
# ప్రభువు సంఘము: నిర్వహణ

సరిగా సంఘం ఎలా నిర్వహింపబడాలి అనేది అనేకులకు లక్ష్యం లేకుండా పోయింది. ఏదియెలాగున్నా, నిర్వహణ అనేది ప్రధాన అంశమైయుంది. దేహానికి అస్థిపంజరం ఎలాగో సంఘానికి నిర్వహణ అలాటిది. అస్థిపంజరం వంగినదై యుంటే, దేహమంతా వికారంగా ఉంటుంది.

## క్రీస్తు, శిరస్సైయున్నాడు

మత శాఖలన్నింటికి భూ సంబంధమైన తలలు, భూ సంబంధమైన కేంద్ర స్థానాలు ఉంటాయి, అయితే ప్రభువు సంఘానికి క్రీస్తే నేడు (నాడు) శిరస్సైయున్నాడు. సంఘము యొక్క కేంద్ర స్థానము క్రీస్తు ఎక్కడున్నాడో ఆ పరలోకమే. దేవుడు "సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తములపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించి"నట్లు పౌలు తెలిపాడు[1] (ఎఫెసీ. 1:22; కొలస్సీ. 1:18ని కూడా చూడు). "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇవ్వబడియున్నది" అని ప్రభువు తన శిష్యులకు తెలియజేశాడు (మత్తయి 28:18).[2]

సంఘానికి భూ సంబంధమైన తలలు గాని కేంద్ర స్థానాలు గాని ఉన్నట్టు బైబిల్లో కన్పించదు. అంతేకాదు, మత శాఖలకున్నట్టి విస్తృతమైన నిర్వహణ ఏర్పాట్లున్నట్టు బైబిల్లో కన్పించదు. క్రొత్త నిబంధన రచనలో ఉన్న దినాల్లో జిల్లా, దేశీయ, లేక అంతర్జాతీయ నిర్వహణ విధానాలు సంఘానికి సంబంధించినంతమట్టుకు లేవు. స్థానిక సంఘానికి మించిన నిర్వహణ రూపాలు లేనే లేవు.




పైనున్న పటంలో, "క్రీస్తు శిరస్సైయున్నాడు" అనే దానిక్రింద చూపించబడిన ("స్థా. సం.") స్థానిక సంఘాలను సూచిస్తున్నాయి. ప్రతి స్థానిక సంఘం మరో దానికి వేరుగాను ప్రత్యేకంగాను ఉన్నట్టు చూపబడింది. స్థానిక సంఘాలు ప్రేమచేత ఒకదానితో నొకటి


అతుకబడి, ఒకదానికొకటి సహాయం చేసికొంటాయి (అపో. 11:28–30; రోమా 15:25, 26), కాని నిర్వహణ సంబంధమైన బంధాలు లేక బంధకాలు ఏవీ లేవు.

ఈ ఏర్పాటును కొన్ని సార్లు "స్థానిక స్వయం పరిపాలన" అని అంటారు. "స్వయం పరిపాలన" అనేది సంయుక్త గ్రీకు పదంనుండి వచ్చింది. ప్రభువు సంఘం యొక్క స్థానిక సంఘం ప్రతిదీ "స్వయం పరిపాలన" కలిగి, క్రీస్తు ప్రభువుకే లోబడియుంటుంది.

పెక్కు భాగాలతో కూడియున్న నేటి ప్రపంచంలో, చిన్న ఏర్పాట్లు పని చేయవని కొందరు భావిస్తారు. సంఘం పనిని కొనసాగించడానికి గాను, అధికమైన ఎక్లిసియాస్టికల్ "మెషినరీ" అవసరమని వారు నిర్బంధం చేస్తారు. ఏదియెలాగున్నా, ప్రభువు యొక్క ఏర్పాటు సంఘ కార్యక్రమాన్ని కొనసాగించడానికి సరిపోతుందని నేను సాక్ష్యమిస్తున్నాను. ఆస్ట్రేలియాలోని మిషను పనిలో నేను పది ఏండ్లు భాగమైయున్నాను. మానవ ఏర్పాటు యొక్క "నిర్వహణతో" నిమిత్తం లేకుండనే ఉన్నాను: ఓక్లహోమాలోని ఈస్ట్‌సైడ్ క్రీస్తు సంఘం నాకు సహాయం చేసింది. ఇతర స్థానిక సంఘాలు అవసరమైన ఆర్థిక సహాయం పంపాయి. ఏ మిషినెరీ సొసైటీతో అవసరం లేకపోయింది.

## స్థానిక సంఘము

క్రొత్త నిబంధనలో స్థానిక సంఘం మాత్రమే నిర్వహణ యొక్క సంఘపు యూనిట్‌గా ఉంది. ఈ పాఠంలోని మిగిలిన భాగంలో, బైబిలు కాలాల్లో స్థానిక సంఘాలు ఎలా నిర్వహించబడ్డాయో దానిమీద మన దృష్టిని నిలుపుదాం. పూర్ణంగా నిర్వహింపబడిన ఫిలిప్పీలోని సంఘానికి[3] పౌలు వ్రాసినప్పుడు, అతడు తన ఉత్తరాన్ని యిలా ఆరంభించాడు: "ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసునందలి సకల పరిశుద్ధులకును[4] అధ్యక్షులకును పరిచారకులకును క్రీస్తు యేసు దాసులైన పౌలును తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది" (ఫిలిప్పీ. 1:1). ఈ వచనంలో నాల్గు గుంపులవారు ప్రస్తావించబడ్డారు: పౌలు తిమోతి అనేవారు సువార్తికులు. వారు, ఫిలిప్పీలోని "పరిశుద్ధులు" అనేవారిని పలుకరించారు. ఈ పదము సాధారణంగా[5] సంఘ సభ్యులకందరికి వర్తిస్తుంది. పరిశుద్ధులలో "పెద్దలు," "పరిచారకులు" అని పౌలు పిలిచిన రెండు ప్రత్యేకమైన గుంపులవారున్నారు. సంపూర్ణంగా నిర్వహింపబడిన స్థానిక సంఘంలో ఈ నాలుగు గుంపులవారు ఎలా యిమిడి ఉంటారో ఈ క్రింది పటం చూపుతుంది:



**అధ్యక్షులు: పెద్దలు**

స్థానిక సంఘముపై నాయకులైనవారిని "పెద్దలు" అని అంటారు. ఈ "పనికి"[6] బహు సాధారణమైన గుర్తింపు యిది (అపొ. 11:30; 14:23; 15:2; 20:17). "పెద్ద" అనే దానికి గ్రీకు పదం *presbuteros*. అంటే, "పెద్ద వయస్కుడు" అని భావం[7]; కాని సంఘ నాయకత్వానికి సంబంధించి అది వయస్సుకంటెను ఉపయోగార్హతను నొక్కి పలుకుతుంది. పెద్దలు ఉపయోగార్హమైన నిర్ణయాలను చేయగలవారై ఉండాలి.

"పెద్దలను" "ఓవర్‌సీర్స్" (పై విచారణ చేయువారు) అని కూడా అంటారు. పౌలు తీతుకు వ్రాసినప్పుడు, "అధ్యక్షుడు" ("బిషప్/ఓవర్‌సీర్స్") మరియు "పెద్ద" అనే పదాలు ఒకదానికి బదులు మరొకటి ఉపయోగించబడ్డాయి:

> నేను నీ కాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్న వాటిని దిద్ది, ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని. ఎవడైనను నిందారహితుడును, ఏక పత్నీ పురుషుడును, దుర్వ్యాపారవిషయము నేరము మోపబడనివారై అవిధేయులు కాక విశ్వాసులైన పిల్లలు గలవాడునై యున్నయెడల అట్టివానిని పెద్దగా నియమింపవచ్చును. ఎందుకనగా అధ్యక్షుడు (KJV; "బిషప్పు") దేవుని గృహనిర్వాహకునివలె నిందారహితుడై యుండవలెను, … (తీతు 1:5-7).[8]

బాగుగా ఎరుకైన "బిషప్" అనే పదం *episkopos* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. దానికి మనం ముందుగా చూచినట్టే "అధ్యక్షుడు" అని అర్థం. దేవుడు వారిని "అధ్యక్షులనుగా చేసినట్టు" పౌలు అన్నాడు (అపొ. 20:17, 28). "పై విచారణ చేయుడని" పేతురు పెద్దలకు బోధించాడు (1 పేతురు 5:1, 2). "అధ్యక్షుడు" ("బిషప్") అనే పదం పెద్దల బాధ్యత యొక్క పరిధిని సూచిస్తుంది: ఒక స్థానిక సంఘానికి సంబంధించిన ప్రతి విషయం వారు పర్యవేక్షిస్తారు.[9]

పెద్దలు / అధ్యక్షులనబడేవారు "కాపరులు" (పాస్టర్స్) అని కూడా పిలువబడతారు. ఎఫెసీ. 4లో యిది నామవాచక రూపంలో కన్పిస్తుంది: "పరిశుద్ధులు సంపూర్ణులగు నట్లు … ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను (ఎఫెసీ. 4:13).[10] "కాపరి" (*poimen*) అనే గ్రీకు పదానికి తర్జుమాగా "pastor" ("పాస్టరు") అనే లాటిన్ పదం ఉపయోగించబడింది. దీనికి క్రియా వాచకం అపొ. 20లో కన్పిస్తుంది. అక్కడ "దేవుడు … సంపాదించిన తన సంఘమును కాయుటకు" (28వ.)[11] అని పెద్దలు/అధ్యక్షులు చెప్పబడ్డారు. ఆ క్రియావాచకం 1 పేతురు 5లో కూడా కన్పిస్తుంది. "మీ మధ్యనున్న దేవుని మందను పై విచారణ చేయుచు దానిని కాయుడి" అని పెద్దలు/అధ్యక్షులు చెప్పబడ్డారు (2 వ.).[12] అపొ. 20 మరియు 1 పేతురు 5లు ఈ పదాలను ఒకదానికి మారుగా మరియొకటి ఉపయోగిస్తున్నాయి.

**పెద్దలు = అధ్యక్షులు = పాస్టర్స్/కాపరులు**

"పాస్టర్స్" లేక "కాపరులు" అనేది పెద్దల పని యొక్క వర్ణనయై ఉంది. మనస్సాక్షి

గల కాపరులు వారి మందల విషయమై శ్రద్ధకలిగి వాటిని కాపాడుతూ వస్తారు, అలాగే పెద్దలు స్థానిక సంఘాన్ని శ్రద్ధతో కాపాడవలసి ఉంటారు. సంఘ నాయకులను గూర్చి, హెబ్రీ. 13:17 యిలా అంటుంది, "మీ పైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్ప చెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు" పెద్దయై ఉండడం భయంకరమైన బాధ్యతయై ఉంది!

నేడు, సువార్తికులు తరచుగా "పాష్టర్స్" అని పిలువబడతారు; కాని క్రొత్త నిబంధన కాలంలో సువార్తికులు సంఘ "కాపరులు" కారు. "పాష్టర్స్" అనేది పెద్దలకే గాని, సువార్తికులకు వర్తించదు.[13]

స్థానిక సంఘంలోని "పెద్దలను" గూర్చి క్రొత్త నిబంధనలో నీవు ఎప్పుడు చదివినా, ఆ పదం బహు వచనంలోనే ఉంటుంది (అపొ. 11:30; 14:23; 15:2; 16:4; 20:17; 21:18; 1 తిమోతి 5:17; తీతు 1:5; యాకోబు 5:14; 1 పేతురు 5:1). స్థానిక సంఘం యొక్క పై విచారణ ఒక పెద్ద కలిగియున్నట్టు మనం ఎన్నడూ చదువం.

కొన్ని మత సంస్థలకు "బిషప్పులు" ఉంటారు. అనేక స్థానిక సంఘాలతో కూడియున్న కొంత ప్రాంతాన్ని వారు కంట్రోల్ చేస్తూ ఉంటారు. (ఇది లేఖనానుసారమైన పద్ధతి కానేకాదు.) స్థానిక స్వయం ప్రతిపత్తి సూత్రాన్ని జ్ఞాపకం చేసికో. లేఖనానుసారంగా, తాము ఏ స్థానిక సంఘంలో సభ్యులైయున్నారో దానిలో ఉన్న పెద్దలు పై విచారణ చేయాలి. "మీలో ఉన్న మందను" కాయుడని పేతురు పెద్దలకు తెలిపారు (1 పేతురు 5:2),[14] అంతే గాని "నూరు మైళ్ల చుట్టునున్న మందలను కాయుమని కాదు."

పెద్దలు/అధ్యక్షులు/పాష్టర్స్ యొక్క యోగ్యతలు 1 తిమోతి 3:1–7 మరియు తీతు 1:5–9లో యివ్వబడ్డాయి. ఈ లేఖన భాగాలు చదవడానికి కొద్ది నిమిషాలు తీసికో. యోగ్యతల ప్రకారము, కేవలం దైవభక్తిగల భర్తలు, తండ్రులు మాత్రమే అర్హులైయున్నట్టు కన్పిస్తుంది. ఒంటరి పురుషులు యోగ్యులు కారు; పిల్లలులేని పురుషులు యోగ్యులు కారు; స్త్రీలు యోగ్యులు కారు; ఆత్మసంబంధమైన ఉపయోగార్హతలు గాని, మంచి తీర్మానాలు గాని లేనివారు యోగ్యులు కానేరరు.

తన సొంత పెద్దలను ఏర్పరచుకొనే బాధ్యత ప్రతి స్థానిక సంఘానికి ఉంది. దైవ ప్రేరేపితంగా సూచింపబడిన యోగ్యతలమీద ఆధారపడినవారు తమ సొంత ఎంపికను చేసికోవాలి.[15]

### సేవకులు: పరిచారకులు

"అధ్యక్షులకును, పరిచారకులకును"[16] అని పౌలు ఫిలిప్పీ. 1:1లో సూచించాడు. "పరిచారకుడు" అనేదానికి "డీకన్" అనే పదం గ్రీకునుండి ఆంగ్లీకరింపబడింది.

## పరిచారకులు = సేవకులు

"పెద్దలకు సహకారులుగా పరిచారకులు" భావింపబడవచ్చు. దేవుడు తమ్మును కోరిన పనియందు నిమగ్నులైయుండేలా, తొలి "పరిచారకులు" స్థానిక సంఘం యొక్క

అవసరతను గూర్చి శ్రద్ధ తీసికొనేవారిలా నియమింపబడ్డారు (అపొ. 6:1–6ను చూడు).[17]

పరిచారకులకు స్వత సిద్ధంగా ఉన్న అధికారమేమియు లేదు.[18] తమ బాధ్యతలను జరిగించడానికి పెద్దలు వారికి యిచ్చిన అధికారం మాత్రమే వారికుంటుంది.

పరిచారకుల యొక్క యోగ్యతలు 1 తిమోతి 3:8–13లో కన్పిస్తాయి. ఆ యోగ్యతలను ఆధారం చేసికొని, తమ సొంత పరిచారకులను ఏర్పాటు చేసికొనే బాధ్యత స్థానిక సంఘంమీద ఉంది (అపొ. 6:3, 5 చూడు).

## ప్రీచర్స్: సువార్తికులు

ఆది సంఘంలో, ప్రీచర్స్ మూడు విధాలుగా పిలువబడేవారు. మొదట, వారు "ప్రకటించువారు" అని పిలువబడ్డారు (రోమా 10:14; 1 తిమోతి 2:7; 2 తిమోతి 1:11) లేక "ప్రకటించినవారు" (1 కొరింథీ. 1:23). "ప్రకటించేవాడు" అనే దానికి గ్రీకు పదం యొక్క అర్థం "కేక వేయువాడు." రాజుయొక్క ప్రకటనలు చాటింపువేయువాడు, రాజైన యేసు ప్రకటనలు చాటించువాడు.[19]

కొన్ని సార్లు ప్రకటించేవారు "సేవకులని" కూడా పిలువబడ్డారు (అపొ. 26:16; రోమా 15:16; ఎఫెసీ. 3:7; 6:21) లేక "పరిచర్య కలవారు" (అపొ. 6:4; 2 తిమోతి 4:5). ("డీకన్") "పరిచారకుడనే" పదం తర్జుమా చేయబడిన మాటనుండే "సేవకుడు" అనే పదం కూడా తర్జుమా చేయబడింది. "మినిష్టర్" అంటే "సేవకుడనే" అర్థం. ప్రతి క్రైస్తవుడు సేవకుడే (లేక సేవకుడై ఉండాలి). అంటే, ప్రతి క్రైస్తవునికి పని చేసే ఒక పరిధి ఉండాలి (ఎఫెసీ. 4:12; హెబ్రీ. 6:10; 1 పేతురు 4:10, 11). గనుక, సువార్తికుడు సంఘానికి "సేవకుడు కాదు." సువార్తికునికి "సేవకుడు" అనే పదం వర్తింపజేయబడినప్పుడు, ఆ పదాన్ని క్వాలిఫై చేయడం మంచిది: "అతడు వాక్య సేవకుడు" (అపొ. 6:4 చూడు) లేక "అతని పరిచర్య వాక్య ప్రకటన."

ప్రకటించేవానికి (ప్రీచర్‌కు) తీర్మానమైన పేరేమంటే – "సువార్తికుడు" (అపొ. 21:8; ఎఫెసీ. 4:11; 2 తిమోతి 4:5).[20] "సువార్తికుడు" అనే పదం సువార్తకు ఉపయోగించే గ్రీకు పదంనుండి వస్తుంది. "[యేసును గూర్చిన] సువార్తను ప్రకటించు వాడు."[21]

నేడు, సువార్తికుని బాధ్యత వాక్యాన్ని బోధించడం, ఉపదేశించడమైయుంది. దైవ సందేశాన్ని ప్రకటించడం అనే దానికంటె ఎక్కువైన ఏ అధికారము అతనికి లేదు.[22]

దేవుడు అతనికి ప్రసాదించిన అంతస్థుకంటె ఎక్కువగా సువార్తికుని హెచ్చించడం సంవత్సరాల తరబడి జరుగుతుంది. లేఖనానుసారము కాని బిరుదులు అతనికి ప్రసాదించబడుతున్నాయి (మత్తయి 23:9). వీటిలో ఒకటి ఆక్షేపణ చేయబడుతున్న "రెవరెండనే"[23] పదం. ఆ పదము KJVలో[24] ఒకే ఒక్కసారి, కీర్తన. 111:9లో కన్పిస్తుంది. దేవుని గూర్చి మాట్లాడుతూ, కీర్తన రచయిత యిలా అంటున్నాడు, "... (holy and reverend is His name") ఆయన నామము "పరిశుద్ధమైనది, పూజార్హమైనది." ఒకే దేవుని నామము "పూజకు పాత్రమై" యున్నది. నేను దేవుడ్ని కానందున "రెవరెండనే" బిరుదును నేను తగిలించుకోలేను.

**పరిశుద్ధులు: ఇతర సభ్యులు**

స్థానిక సంఘానికి యింకా ఎక్కువైన పనులును, ప్రాముఖ్యమైనవి అనేకాలుంటాయి. ఉదాహరణకు, బహిరంగంగా వాక్యం ప్రకటించేవారు ఉంటారు (ఎఫెసీ. 4:11ను చూడు). ఏదియెలాగున్నా, ప్రస్తుతానికి, సంఘంలోని సభ్యులందరిని చేర్చేవిధంగా, ఫిలిప్పీ. 1:1లో ఉపయోగింపబడిన "పరిశుద్ధులనే" పదాన్ని చూద్దాం. ప్రతి సభ్యుడును, పెద్దల క్రింద అణిగియుండడం అవసరం.[25] హెబ్రీ. 13:17 యిలా అంటుంది, "మీ పైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్ప చెప్పవలసినవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ప్రయోజనము గనుక దుఃఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి."

## ముగింపు

నీవు ఎక్కడ ఆరాధిస్తున్నావో, సేవిస్తున్నావో, నీవు ఈలాటి ప్రశ్నలను నిన్ను నీవే అడుగుకోవాలి: "ఆ స్థానిక సంఘం స్వతంత్రమైనదేనా – లేక మరొక శిరస్సుకో లేక మానవ సంస్థకో లెక్క చెప్పవలసి యుంటుందో?"; ఒక సువార్తికుడు "స్థానిక సంఘం యొక్క ప్రీచర్‌గా ఉంటాడా? లేక పాస్టర్ అని పిలువబడతాడా?"; "లేఖనానుసారం కాని 'రెవరెండ్' అనే పేరు పెట్టుకుంటాడా?"

సంఘ నిర్వహణ ప్రాముఖ్యమే అయినా, అది దేవుని చిత్త ప్రకారమయ్యిందై ఉండాలి.

సూచనలు

[1]ఒత్తి పలికింది నాది. [2]ఒత్తి పలికింది నాది. [3]సంఘ నాయకులకు దేవుడు సూచించిన యోగ్యతలు అవసరమన్న సంగతిని పాఠంలో చదువుతాం. ఉన్న పురుషులలో అట్టి యోగ్యతలు కలవారు లేకున్నట్టయితే, వారిని పెద్దలగా నియమించరాదు (తీతు 1:5 చూడు). దైవ ప్రేరేపితమైన యోగ్యతలను కలిగియుండేలా స్థానిక సంఘం నిరంతరం మనుష్యులను పెంచుతూ ఉండాలి. [4]ఇక్కడ (bishops) అధ్యక్షులు ఉన్నారు. బిషప్పులంటే ఓవర్ సీర్స్ అని అర్థం. [5]గత పాఠాన్ని రివ్యూ చేయి. [6]"ఆఫీస్" అనే పదం కొటేషన్‌లో పెట్టబడింది. వాస్తవానికి అది పదవి అనే దానికంటే పని అనే పదాన్ని నేను ఎక్కువగా యిష్టపడతాను. పెద్దరికం అనేది పొజిషన్ కాదు, గాని పనియై ఉంది, బాధ్యతయై ఉంది. [7]సంఘ నాయకులకు ఉపయోగింపబడిన పదజాలం (పెద్దలు, పరిచారకులు, వగైరాలు) ఆనాటి సాధారణమైన వాడుకలో ఉన్నవే. క్రొత్త నిబంధనలో సాధారణమైన పరిస్థితికి కూడా ఈ పదాలు వాడబడ్డాయి. అది సాధారణమైన పరిస్థితిలోనే వాడబడిందో లేక సంఘ నాయకులయొక్క ప్రత్యేకమైన అర్థంతోనే ఉపయోగించబడిందో సందర్భం తేల్చివేస్తుంది. [8]ఒత్తి పలికింది నాది. [9]పెద్దలు ఆత్మ సంబంధమైన వాటిని పర్యవేక్షిస్తారు, పరిచారకులు భౌతికమైన వాటిని పర్యవేక్షిస్తారు అని కొన్నిసార్లు చెప్పబడుతుంది. ఇది నిజం కాదు. భౌతికమైన ప్రతి వివరాన్ని జాగ్రత్త తీసికొనేలా పెద్దలు పరిచారకులకు పని నియమింపవచ్చు గాని, స్థానిక సంఘంమీద ప్రాబల్యం చూపే ప్రతి పనిమీద పెద్దలే చిట్ట చివరి బాధ్యులై యుంటారు. [10]ఒత్తి పలికింది నాది.

[11]ఒత్తి పలికింది నాది. [12]ఒత్తి పలికింది నాది. [13]ఒక సువార్తికునికి పెద్ద యొక్క యోగ్యతలు ఉన్నట్టయితే, ఆ స్థాయిలో పని చేయుమని సంఘం అతన్ని అడిగినట్టయితే, అతడు పెద్దలలో/అధ్యక్షుల్లో/కాపరుల్లో ఒకడుగా రూపొందుతాడు, కాని లేఖనానుసారంగా అతడే పాస్టరై (కాపరియై) యుండడానికి వీలు లేదు. [14]ఒత్తి పలికింది నాది. [15]నియమింపబడిన యోగ్యతల యొక్క ఆధారాన్నిబట్టి స్థానిక సంఘము దాని పెద్దలను ఏర్పరచుకొనడంలో, అపొ. 6:3, 5ను చూడు. [16]ఒత్తి పలికింది నాది. [17]"పరిచారకులు" అనే పదాన్ని కోట్స్‌లో ఉంచాను ఎందుకంటే

వీరు నిజంగా “అధికార పూర్వకమైన” పరిచారకులా కాదా అనే ఒక ప్రశ్న ఉంది. వారు పరిచారకుల పనిని చేశారు, “పరిచారకుడు” అని తర్జుమా చేయబడిన పదం యొక్క క్రియావాచక రూపం అపొ. 6:2లో వినియోగింపబడింది. [18]“బోర్డ్ ఆఫ్ డీకన్స్” సంఘాన్ని నడిపించాలని క్రొత్త నిబంధన బోధించ లేదు. [19]ఒకడు ఫుల్ టైమ్ సువార్తికుడా లేక ఏదో ఒక పని చేసికొంటూ ఆదివారాల్లో బోధిస్తూ ఉంటాడా? అనే దానికి పెద్ద తేడాలేదు. అతడు ప్రకటించేవాడే. [20]“సువార్తికుడు” అనేవాడు సంచరిస్తుంటాడా లేక ఒకే ఊరిలో ఉండి సువార్తను ప్రకటిస్తుంటాడా అనే దానితో ఏ సంబంధం లేదు.

[21]“సువార్తికుడు” అనే దానికి క్రియా రూపము యొక్క మూలము తరచుగా క్రొత్త నిబంధనయందు కన్పిస్తుంది. “సువార్తను ప్రకటించుట” అని దాని అక్షరార్థం, అయితే అది ప్రకటించువాడు అని సాధారణంగా తర్జుమా చేయబడింది (అపొ. 8:35; రోమా 1:15 చూడు). [22]“సువార్తికుని అధికారము” పెత్తనపు చెలామణిగా క్రొత్త నిబంధన బోధించలేదు. [23]*The American Heritage Dictionary*, 3d ed., s.v. “reverend.” [24]ఈ పదాన్ని NASB “awesome” (“భక్తి పూర్వకమైన భయము” అని తర్జుమా చేస్తుంది. RSV “terrible” (భయంకరమైన) అని తర్జుమా చేసింది. (ఎక్కువమంది “awesome” అనే టైటల్‌ను కోరుకుంటారు.) [25]వారు స్థానిక సంఘాన్ని త్రోవ తప్పించనంతకాలం (అపొ. 20:28–31), పెద్దల యొక్క నిర్ణయాల ప్రకారం స్థానిక సంఘం నడువవలసిందే.